# గోవుల అక్రమ రవాణా ను అడ్డుకుంటాం మహేశ్వరం విశ్వహిందు పరిషద్ బజరంగ్ దళ్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 23**విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ మహేశ్వరం జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బక్రీద్ సందర్భంగా గోవుల అక్రమ రవాణా ని అడ్డుకోవడానికి సంబంధించినటువంటి విషయాలను చర్చించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మండల రాజు గారు, విశ్వహిందూ పరిషత్ సహకార దర్శి ఎర్ర రాఘవేందర్ కట్టర్ హిందూ గారు, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ గంగపురం శివకుమార్ గారు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో గోరక్షకు సంబంధించినటువంటి విభాగం తుక్కుగూడలో సోమవారం రోజున జరగబోయే పశువుల సంతలో విపరీతంగా భాగ్యనగర్ కు కబేలాలకు తరలించడం జరుగుతా ఉన్నది వాటిని అడ్డుకోవడానికి విశ్వహిందూ పరిషత్ గో రక్ష విభాగం ఎంతగానో ప్రయత్నం చేస్తా ఉంది. దానికి పోలీసులు కూడా పూర్తిగా సహకరించాలని చెప్పేసి తెలియజేయడం జరుగుతున్నది. సోమవారం జరగబోయే సంతలో ఒక్క గోమాత కూడా కబేలాలకు తరలించకుండా చూడాలని ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు తెలంగాణ రాష్ట్ర పోలీసు వ్యవస్థకు తెలియజేయడం జరుగుతున్నాయి ఒకవేళ అలా జరగని ఎడల విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గో రక్ష విభాగం వాటిని అడ్డుకోవడానికి వేలాదిగా తరలివస్తారని తెలియజేస్తున్నాం. హిందువులు గోవులని దేవతల చూస్తారు దానిని ఒక వర్గం వారు హిందువులకు వ్యతిరేకంగా గోవులను వధిస్తూ హిందువులపై పగ తీర్చుకోవాలని ప్రయత్నం చేస్తా ఉన్నారు అలాంటి వారిని కూడా కఠినంగా శిక్షించాలని చెప్పేసి విశ్వహిందూ పరిషత్ తెలియజేస్తూ ఉన్నది ఏదైతే మహేశ్వరంలో షార్ట్హౌస్ నిర్వహిస్తున్నారు వాటిని కూడా వెంబడే మూసివేయాలని మహేశ్వరం మండలం ప్రభుత్వ అధికారులు పోలీసు వ్యవస్థ చర్య తీసుకొని దానిని కూడా వెంబడి మూసివేయాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ తెలియజేస్తా ఉంది. ఒకవేళ



ప్రభుత్వ అధికారులు కానీ పోలీస్ వ్యవస్థ కాని దీనిని పట్టించుకోకుంటే విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం రంగంలోకి దిగి తుక్కుగూడలో సోమవారం జరగబోయే సంతను అడ్డుకోవడం జరుగుతుంది అలాగే మహేశ్వరంలో నిర్వహిస్తున్న షార్ట్ హౌస్ అడ్డుకోవడం జరుగుతుంది కావున ప్రభుత్వ అధికారులు హిందువులకు సహకరించి వీటిని వెంబడి మూసి వేయింపవలెను విశ్వహిందూ పరిషత్ కోరుతా ఉంది.

## పదవులకు వన్నె తీసుకురండి

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" శ్రీ అంబా భవాని మాత దేవాలయ నూతన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా చంద్రయ్య ఎమ్మెల్యే సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర ప్రముఖులు భవాని మాతకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అయ్యవార్లపై అజమాయిషీ వద్దు.. గత పాలకులు చేసిన తప్పిదాలకే అమ్మ ఆగ్రహించింది ఎవరేం చేశారో అమ్మ అన్ని గ్రహిస్తుంది



పదవులు తీసుకోవడమే కాదు వాటికి వన్నెతెచ్చే విధంగా మనం చేసే పనులు గొప్పగా ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట శ్రీ అంబా భవాని మాత దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం నూతన అభివృద్ధి కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా చాకలి చంద్రయ్య, కమిటీ సభ్యులు నాగారం రాంరెడ్డి, బాలరత్నం గౌడ్, ముత్యాల రాములు, జంగం లింగం, మహేష్, రేణుకలతో ఎండోమెంట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ .. నూతన అభివృద్ధి కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఈ దేవాలయానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని అన్నారు. కొలిచిన భక్తుల పాలిట కొంగుబంగారమై భక్తుల కోరికలు తీర్చే తల్లి శ్రీ అంబా భవాని మాత అని ఆయన పేర్కొన్నారు. భక్తులు అనేక ప్రాంతాల నుండి ఇక్కడికి వస్తుంటారని వారి కోసం అన్ని సౌకర్యాలు తీర్చిదిద్దాలని ఎండోమెంట్ శాఖ సహకారంతో ఇక్కడ పాలకవర్గం నూతనంగా ఎన్నికైన వారు ఎంతో బాధ్యతగా తమ పనులు చేపట్టాలని సూచించారు. పదవులు తీసుకోవడం కాదు, పదవులకు వన్నె తెచ్చే విదంగా ఉండాలన్నారు. గత కమిటీ ఉన్నప్పుడు నిధులు తెచ్చాం కానీ పనులు జరగలేదన్నారు. అమ్మకు అన్నీ తెలుసు.. శ్రీ అంబ భవాని మాతకు అన్ని తెలుసు ఎవరెన్ని చేసినా అమ్మ చూస్తూ ఊరుకోదు అని గత పాలకవర్గం డబ్బులు ఉన్నప్పటికీ కూడా అభివృద్ధి పనులు చేపట్టలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మవారి దగ్గర ఎవరేం చేశారు అంబ భవాని అన్ని గ్రహిస్తుందని ఇక్కడ రాజకీయాలు చేస్తే అంత మంచిది కాదని అమ్మవారు తిరిగి చూపిస్తారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్యాత్మిక ధోరణితో హెచ్చరించారు. 50 లక్షలు మంజూరు చేసినా ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. భవాని మాత సేవ, ఆలయ అభివృద్ధి చేయాలని సూచించారు. బాధ్యతలు తీసుకున్నప్పుడు దానికి కట్టుబడి ఉండాలని కోరారు. ఎవరు ఎవరి హయాంలో మంచి అభివృద్ధి పనులు చేసిన ఎల్లకాలం గుర్తుండి పోతుందని అన్నారు. అయ్యవార్లపై అజమాయిషీ వద్దు.. అంబ భవాని ఆలయంలో అయ్యవార్లపై ఆజమయిషి చెలాయించే ప్రయత్నం చేయొద్దని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు బాధ్యత తీసుకుని ఎంతో అభివృద్ధి చేసారని గుర్తు చేశారు. బాధ్యత ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎవరు ఎవరికి శత్రువులుగా ఉండకుండా అందరూ కలిసి దేవాలయం, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. సంకల్పంతో పని చేయండని సూచించారు. దాతలు, భక్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాక సందర్భంగా అంతకుముందు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు..

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాలు

**ముత్యాలమ్మ ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**కౌన్సిలర్ మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి**

**మహాన్ న్యూస్,దుబ్బాక, మే 23,** విశిష్టమైన తెలంగాణ సంస్కృతికి బోనాల వేడుకలు ప్రతీకలుగా నిలుస్తాయని కౌన్సిలర్ మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వార్డులో గల ముత్యాలమ్మ అలయ వార్షికోత్సవ సందర్భంగా బోనాలు వేడుకల్లో తన కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు వివిధ సంప్రదాయాలను గౌరవించాల్సిందని టీఆర్ఎస్ హయాంలో కేసిఆర్ పాలనలో బోనాలు వేడుకలకు ప్రాముఖ్యత పెరిగిందన్నారు ముత్యాలమ్మ ఆశీస్సులతో వార్డు ప్రజలు సుభిక్షంగా ఉండాలని రైతులు పాడి పంటలతో తులతూగాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు మూర్తి రాజేందర్ రెడ్డి, మూర్తి నారాయణ రెడ్డి, దుర్గా రెడ్డి, మూర్తి శ్రవన్ కుమార్ రెడ్డి, మూర్తి నరేష్ రెడ్డి మూర్తి రాజేందర్ రెడ్డి తదితరులున్నారు

## సి సి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 23:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ కోర్టు ఆవరణలో మున్సిపల్ సాధారణ నిధుల 15 లక్షల రూపాయలతో సి సి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,న్యాయవాదులు సబియా సుల్తానా, నర్వ వేణుగోపాలరావు పబ్బే శ్రీశైలం, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసమూర్తి, కౌన్సిలర్లు శ్రావణి ,మురళీమోహన్(అప్పి), పెంటయ్య, దిలీప్, బచ్చలి నరేష్, కొప్పునూరి ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మహమ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్, ,సాదిక్, చందు లాల్, ముబారక్ అలీ ఖాన్ సయ్యద్ ఖదీర్, జయప్రకాష్, మంగ అశోక్, మంగ మధు, రవితేజ, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు..

## తానూరు మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**నిర్మల్ జిల్లా,మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, 23 మే** నిర్మల్ జిల్లా తానూరు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను నిర్మల్ జిల్లా హౌసింగ్ పీడీ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ దయానంద్, ఎంపీడీవో శ్రీధర్, ఏ ఈ మహేష్ పాల్గొని నిర్మాణ పనులపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మండల బీజేపీ అధ్యక్షులు



పూంద్ర లక్ష్మణ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి లబ్ధిదారులకు త్వరగా ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నాంపల్లి భార్గహా ఇ యూసుఫ్ ఫైన్ దర్గాను దర్శించుకున్న హాజీ బాబా

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 23** మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం గ్రామానికి చెందిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా హైదరాబాద్ నగరంలో ప్రసిద్ధిగాంచిన అతి పవిత్రమైన దర్గా హజరత్ సయ్యదిన యూసఫ్ బాబా రహమతుల్లా అలై మరియు షరీఫ్ బాబా రహమతుల్లా అలై దర్గా 326 వ ఉరిష షరీఫ్ గ్రంధోత్సవం సందర్భంగా ప్రత్యేక




ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ప్రజలు రైతులు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సిరిసంపదలతో సుఖంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసే పంటలు బాగా పండాలని తెలంగాణ రాష్ట్ర మరింత అభివృద్ధి చెందాలని దర్గాలో కోరుకున్నామన్నారు

## వేగంగా కొనుగోళ్లు:మల్లాయపల్లి సెంటర్ సందర్శన

**:పిఏసిఎస్ వైస్ చేర్మెన్ కాల్వ నరేష్**

**మహాన్ న్యూస్,దుబ్బాక, మే 23:** వారం రోజుల్లో వడ్ల కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.శనివారం నాడు దుబ్బాక మున్సిపాలిటీ 1వ వార్డు పరిధిలోని మల్లాయపల్లి ప్యాజా (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ వైస్ చేర్మెన్ కాల్వ నరేష్,నాయకులు సందర్శించారు.అక్కడ ఉన్న హమాలీ కార్మికులతో మాట్లాడి, తూకాలు (కాంటాలు) త్వరగా పూర్తి చేసి, ధాన్యాన్ని దుబ్బాక మావీజ (అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ) గోదాములకు తరలించాలని



ఆదేశించారు. ?కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేగంగా జరుగుతున్నాయని, ప్రక్రియపై రైతులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.?ప్రతిపక్ష నాయకులు రాజకీయ స్వలాభం కోసం రైతులను రెచ్చగొడుతున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ విమర్శించారు.ప్రతి రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## 27 బహిరంగ సభ విజయవంతం చేయండి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ 23 /5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి, నల్లోల్ల లక్ష్మణ్ నిర్మల్ జిల్లా కేంద్రంలోని చత్రపతి శంభాజీ మహారాజ్ ప్రాంగణంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ, వాల్మీకి నగర్, బంగాల్పేట్, బుధవారపేట్, కస్బా కోలి గల్లి, నాయుడు వాడ కాలనీలలో ఎవరి కులమెంతో వారికి అంత వాటా బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ, ఎస్టీలకు వాటా ఇవ్వకుండా 10 శాతం లేని అగ్రకులాలు దోచుకు తింటున్నాయని విమర్శించారు. రానున్న కాలంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పోరాటం చేయాల్సిన అత్యవసరత ఉందని, ఈ బహిరంగ సభలో పాల్గొని బీసీ ఎస్సీ ఎస్టీ లందరూ పాల్గొని మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్, న్యాయ సలహాదారులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ ముదిరాజ్, నాయకులు పాతర్ల హరీష్ పాల్గొన్నారు.


## భూమిని ఆన్ లైన్ లో నుంచి తీసేశారని వి ఆర్ ఓ ను చెప్పుతో కొట్టిన మహిళా రైతు




**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ 23/5/2026 నేను నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. ప్రజల్లో ఇలాంటి మార్పు రావాలి. తమకు అన్యాయం జరిగితే వెంటనే అన్యాయం చేసిన వాన్ని ఇలా మెట్టుతో కొట్టాలి

## జోగు రాములమ్మ కి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళు లర్పిస్తూ కన్నీటి వీడ్కోలతో కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** జోగు రాములమ్మ గారి మృతికి తీవ్ర సంతాపం తెలుపుతూ శతాధిక సంవత్సరాలు కుటుంబ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరి మేలు కోరుతూ నిర్విరామంగా కృషి చేసిన మీ మరణం తీవ్ర దిబ్భ్రాంతిని కలిగించింది కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మీ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకుంటా ఉన్నాను నేడు మా యొక్క చిన్ని గారు జోగు రాములమ్మ గారి యొక్క వయస్సు నేటి దినము వరకు 101 సంవత్సరములు మరియు మీరు




100 సంవత్సరములు బ్రతికిన కూడా మీకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా బిపి కానీ షుగర్ కానీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా నిండు నూరేళ్లు జీవించిన మీకు రెండు చేతులు జోడించి నమస్సుమాంజలు తెలియజేస్తున్నాను భగవంతుడు మీకు పూర్తి ఆయుష్షును ఇచ్చినందుకు మరి మీరు పూర్తి ఆయుష్ పొందినందుకు మా యొక్క మూడు కుటుంబాలు మా యొక్క మూడు వంశాల నుండి మీకు పాదాభివందనాలు తెలియజేస్తూ మీ కొడుకు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మీ పెద్ద కోడలు జోగు భాగ్యమ్మ గారి అమ్మగారు మరియు మాకు అమ్మమ్మ గారు వారు మాదన్నపేట వాస్తవ్యులు వారు దుద్యాల వంశీకులు మరియు కర్నాటి మనోహర్ మహేశ్వరం కర్నాటి వంశకులం మరియు జోగు వంశీకులు ఈ మూడు వంశముల నుండి ఇంత పెద్ద ఆయుష్షును పొందిన మీకు మరొకసారి నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ నేడు మీ యొక్క మరణ వార్త విని చాలా చలించిపోయాను కన్నీటి వీడ్కోలతో కర్నాటి మనోహర్ మరియు మీ యొక్క కొడుకులు, మరియు మీ కూతుళ్లు మరియు మీ మనవళ్లు మనవరాలు ముని మనవళ్లు ముని మనవరాళ్లు అందరిని చూసి కడుపునిండా కానీ పెంచి ప్రతి ఒక్కరి పెళ్లిళ్లు చేసి నేడు నీవు మాకు అందరాని లోకాలకు అనంత లోకాలకు స్వర్గ లోకాలకు వెళ్లినందుకు స్మరించుకుంటున్నాను మరియు మీ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ మీరు ఏ లోకంలో ఉన్న మీ కొడుకులకు మీ బిడ్డలకు మీ మనవాళ్లు మనవరాళ్లను మీ కోడళ్ళకు అందరికీ కూడా మీ ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటూ నీ కొడుకు నిన్ను చిన్నిగా పిలువబడు కర్నాటి మనోహర్ మహేశ్వరం ఓం శాంతి ఓం శాంతి స్వర్గా లోక ప్రాప్తిరస్తు మా చిన్ని గారికి జోగు గారికి మరొక్కసారి పాదాభివందనాలు తెలియజేస్తూ మీ కొడుకు కర్నాటి

